# అందరి చూపు.. వరంగల్ వైపు

- ఏకమవుతున్న బీసీలు
- 2న రాజకీయ యుద్ధభేరికి సర్వం సన్నద్ధం
- రాజ్యాధికారమే లక్ష్యంగా అడుగులు
- హలో బీసీ..చలో వరంగల్ అంటూ నేతల ప్రచారం
- వేదిక కానున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా అంటేనే పోరాటాలకు పురిటి గడ్డ.. ఏ గ్రామాన్ని కదిలించినా పోరాటయోధుల వీరత్వం అడుగడుగునా పలకరిస్తుంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ అలుపెరుగని పోరాటం చేసిన చరిత్ర వరంగల్ కు ఉంది. అలాంటి ఉద్యమ చరిత్ర కలిగిన వరంగల్ నేడు 'బీసీ రాజకీయ యుద్ధభేరి'కి వేదికైంది. హలో బీసీ..చలో వరంగల్ నినాదంతో ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీసీలంతా ఒక్కటవుతున్నారు. రాజకీయాలకు అతీతంగా రాజ్యాధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురికావడాన్ని ప్రశ్నిస్తున్నారు. మేము ఎంతో మాకు అంత వాటా దక్కాలని నినదిస్తున్నారు. తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బీసీలు ఇక ఊరుకునేది లేదంటూ విప్లవ శంఖారావం పూరిస్తున్నారు.




## యుద్ధభేరి మోగిద్దాం..

### పలువురు వక్తల పిలుపు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తరతరాలుగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణచివేతకు గురవుతున్న బీసీలంతా ఒక్కటిగా యుద్ధభేరి మోగించాల్సిన తరుణం ఆసన్నమైందని పలువురు బీసీ నేతలు పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలీలందరూ హనుమకొండ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హలో బీసీ.. చలో వరంగల్ పేరిట నిర్వహించనున్న 'బీసీ రాజకీయ యుద్ధభేరి' పోస్టర్ ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో మధ్యాహ్నం 2 గంటలను నిర్వహించనున్న బహిరంగ సభకు బీసీలందరూ ముఖ్యంగా పద్మశాలి లందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం మాట్లాడుతూ బీసీలు రాజకీయాలను శాసించి రాజ్యాధికారాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈడబ్ల్యూఎస్ దేశవ్యాప్తంగా 60 లక్షల మంది నిరుద్యోగులకు శాపంగా మారిందన్నారు. కేవలం మూడు శాతం ఉన్న ఓసి కులాలకు 10 శాతం, 65 శాతం ఉన్న బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు మాత్రమే అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి సమ్మారావు, వన్నాల శ్రీరాములు, గుండు ప్రభాకర్ మాట్లాడుతూ బీసీలు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు వద్నాల నరేందర్, ఆడెపు రవీందర్, బచ్చు ఆనందం, దుస్సా శివశంకర్, వేముల సదానందం, కుసుమ శ్యాంసుందర్, గుండు సదానందం, జానకి రాములు, వైద్యం రాజగోపాల్, గుడిమల్ల కృష్ణారావు, డాక్టర్ పరికిపండ్ల అశోక్, చిప్పా వెంకటేశ్వర్లు, శామంతుల శ్రీనివాస్, బేతి అశోక్, డాక్టర్ మేడారపు సుధాకర్, గాడి పల్లి రాజేశ్వరరావు, బైరి శ్రీనివాస్, జానకి రాములు, కుసుమ సూర్య కిరణ్, పరికిపండ్ల వేణు, రాజేంద్రప్రసాద్, బత్తుల రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రంగసాయిపేటలో..

ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి మద్దతుగా 42వ డివిజన్ నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని జినుక రమేష్ కురుమ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జినుక రమేష్ మాట్లాడుతూ ఎంతో కాలంగా అణచి వేతకు గురవుతున్న బీసీలంతా ఒక్కతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన-పూర్ణచందర్, శెంకేశి అనిల్ మున్నూరు కాపు, సీతారాములు కురుమ, కంచ మల్లయ్య కురుమ, మండల నరసింహా రాములు, వద్దే శిరీష్, సుమన్ గౌడ్, దువ్వ రాజు ముదిరాజ్, ఎలుగు రాజేష్ గంగపుత్ర పాల్గొన్నారు.



## ఆరె కులస్తుల మద్దతు..

హలో బీసీ..చలో వరంగల్ నినాదంతో ఫిబ్రవరి 2న నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభ సక్సెస్ చేసేందుకు ఆరె కులస్తులు కృషి చేయాలని బీసీ నేత, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ కోరారు. హనుమకొండలోని బాలసముద్రం ఆరె సంఘ భవనంలో గురువారం ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం వేణు మాధవ్, ఆరె సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, తెలంగాణ బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగ్లె శివాజీ, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి కండె రావు, నాయకులు దుమాల సుధాకర్, కౌడగాని నర్సింగరావు, లోనే దీపక్ జి, హింగే భాస్కర్, సుధాకర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాధికారం లేకనే బీసీ డాక్టర్లకు అన్యాయం..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో బీసీ డాక్టర్లకు అన్యాయం జరుగుతోందని, ఒక్క మంచి పోస్టులో కూడా బీసీ డాక్టర్లు లేని పరిస్థితి నెలకొందని దీనికంతటికి కారణం బీసీ రాజ్యాధికారం లేకపోవడమే అని బీసీ నేత, కూడా మాజీ చైర్మన్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హనుమకొండలోని ఆఫీసర్స్ క్లబ్ లో బీసీ డాక్టర్స్ ఫోరమ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ, వరంగల్ బాధ్యులు డాక్టర్ కూరపాటి రమేష్ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 76 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటికీ బీసీలకు అధికారం రావడం లేదంటే విభజించి పాలించిన రాజకీయ నాయకులే కారణం అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఫిబ్రవరి 2న బీసీ రాజకీయ యుద్ధభేరి జరిగి తీరుతుందన్నారు. లక్ష మందితో కాదు లక్షలాది మందితో యుద్ధభేరి జరగబోతుందన్నారు. ఈ యుద్ధభేరి సభలో డాక్టర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. అనంతరం కూరపాటి రమేష్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న, సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీసీ రాజకీయ యుద్ధభేరి జరగబోతుందన్నారు. యుద్ధభేరికి డాక్టర్లు పూర్తి మద్దతుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ యాదవ్, డాక్టర్ కూరపాటి రాధిక, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎర్రం శ్రీధర్ రాజు, డాక్టర్ అంబటి అజయ్, డాక్టర్ రోహిణి, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ వరుణ్ బాబు, డాక్టర్ కల్వగిరి సుధాకర్, డాక్టర్ దీప, డాక్టర్ మూర్తి, డాక్టర్ రవి, డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, డాక్టర్ రాము వడిదల, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ శిరీష్, డాక్టర్ ఫిరిష్మా పాల్గొన్నారు.




## బీసీలం ఏకమవుదాం..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీలం ఏకమవుదాం.. రాజ్యాధికారం కోసం పోరాడుదమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 10వ డివిజన్‌లోని మచిలీబజార్ ముదిరాజ్ భవన్‌లో గురువారం ముదిరాజ్ నాయకులు భయ్య శోభన్, పులి మధు ఆధ్వర్యంలో బీసీ రాజకీయ యుద్ధభేరి ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ... బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రకాశ్, రాజేశ్, శ్రీకాంత్, సాంబయ్య, అరుణ్, వనజ, లక్ష్మీ, సుష్మచంద్ర, భాగ్య, స్వప్న, శ్యామల, సంధ్యారాణి, కొమురమ్మ, సరోజన, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## హలో ముదిరాజ్ చలో వరంగల్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈనెల 2న వరంగల్ లో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి మహబూబాబాద్ జిల్లా నుంచి ప్రతి ముదిరాజ్ బిడ్డ తరలి రావాలని తెలంగాణ మురారి మహాసభ రాష్ట్ర కార్యదర్శి నిల దుర్గేశ్ పిలుపునిచ్చారు. బీసీలకు వచ్చే ఎన్నికల్లో 42 శాతం ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చెఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంబద్రం, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చెంద గోపి, కేసముద్రం మండలం అధ్యక్షులు కవటం శ్రీనివాస్, సీరోల్ మండల అధ్యక్షులు గోల్కొండ వీరన్న, సెక్రెటరీ తోట శ్రీనివాస్, నేరేడు ఉప్పలయ్య, గోల్కొండ రామ్మూర్తి గోల్కొండ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.